గుజరాత్‌ను వీడిన బిల్కిస్ బానో కుటుంబం

- దోషులకు సుప్రీం బెయిల్‌తో భయాందోళన
- ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా పోరాడతా : బాధితురాలి బిల్కిస్ బానో



అహ్మదాబాద్ : సామూహిక లైంగికదాడి, ఏడుగురు కుటుంబ సభ్యుల హత్య కేసులో ఇద్దరు దోషులకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేస్తూ, వారి యావజ్జీవ కారాగార శిక్షను నిలిపివేస్తూ తీర్పునివ్వడంతో భయభ్రాంతులకు గురైన బిల్కిస్ బానో కుటుంబం గుజరాత్‌ను విడిచి వెళ్లిపోయింది. ఈ విషయాన్ని ఆమె బంధువు మంగళవారం తెలిపారు. 2002 గుజరాత్ అల్లర్ల సమయంలో బిల్కిస్ బానోపై సామూహిక లైంగికదాడి, ఆమె కుటుంబంలోని ఏడుగురిపై హత్య కేసులో 2008లో ముంబైలోని ప్రత్యేక సీబీఐ కోర్టు 11 మందిని దోషులుగా నిర్ధారించింది. 14 ఏండ్లు జైలులో గడిపారని, మంచి ప్రవర్తన కలిగివున్నారని పేర్కొంటూ గుజరాత్ ప్రభుత్వం ఈ 11 మందినీ 2022లో విడుదల చేయగా, 2024 జనవరిలో సుప్రీంకోర్టు రద్దు చేసింది. అనారోగ్యంతో ఉన్నామని, సుదీర్ఘ కాలం జైలులో ఉన్నామని ఇద్దరు దోషులు పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని పరిగణనలోకి తీసుకుని జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ పిబి వరలేతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం బిపిన్ చంద్ర జోషి, ప్రదీప్ మోర్ధియాలకు విధించిన యావజ్జీవ కారాగార శిక్షలను అక్టోబర్ 28న నిలిపివేసి, బెయిల్ మంజూరు చేసింది.

దీంతో దుర్మార్గమైన కేసుల విషయంలో సానుభూతి చూపకూడదన్న అంశాన్ని ధర్మాసనం పరిగణనలోకి తీసుకోలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనీసం విచారణ కూడా జరగకుండా ఎందరో అమాయకులు దశాబ్దాలుగా జైళ్లలో మగ్గిపోతున్నారని, వారి గురించి ఆలోచించకుండా ఈ కేసులో బెయిల్ మంజూరు చేయడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

ఈ కేసులో దోషులుగా తేలిన 11 మందిలో ఇద్దరికి శిక్షలను నిలిపివేస్తూ, వారికి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

''ఆమె (బానో) సుప్రీం తీర్పు ముందు వరకు గుజరాత్‌లోనే ఉంది. కానీ భయం కారణంగా, ఆ కుటుంబం ఎప్పటికప్పుడు తమ నివాస స్థలాన్ని మార్చుకుంటుండేది. కానీ అక్టోబర్ 28న సుప్రీంకోర్టు ఇద్దరు దోషులకు బెయిల్ మంజూరు చేసిన తర్వాత, ఆ కుటుంబం నవంబర్ 2-3 తేదీల్లో రాష్ట్రాన్నే విడిచి వెళ్లిపోయింది. ఈ విషయం గురించి మాకు ఎవరూ తెలపలేదు. బానో న్యాయవాదికి కూడా దీని గురించి తెలియదు. సోషల్ మీడియా ద్వారానే ఈ విషయం తెలుసుకున్నాం. సుప్రీంకోర్టు తీర్పు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ''అని గుజరాత్‌లోని దాహోద్ జిల్లాలోని దేవ్‌గఢ్ బరియా పట్టణంలో నివసిస్తున్న ఆమె మామ రజాక్ మన్సూరి తెలిపారు.

అంతేకాక ''ఈ దోషులు పెరోల్‌పై బయటకు వచ్చినప్పుడు తరచుగా మా గ్రామానికి తిరిగి వచ్చేవారు. అలా వచ్చినప్పుడు కొన్నిసార్లు 15 రోజులు, మరి కొన్నిసార్లు నెల రోజులు ఉండే వారు. ప్రస్తుతం గోద్రా, దాహోద్ ఉప-జైళ్లలో ఉన్నారు. ఒక దోషి ప్రస్తుతం ఒక నెల పెరోల్‌పై బయట ఉన్నాడు''. అని మన్సూరి అన్నారు.

సుప్రీం ఉత్తర్వులు బాధ కలిగించాయి: బానో

తన వాదన వినకుండానే సుప్రీంకోర్టు ఇద్దరు దోషులకు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం బాధకలిగించిందని బానో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురైనట్టు తెలిపారు.

'' నన్ను పిలవకుండా, నా వాదన వినకుండా సుప్రీంకోర్టు మరోసారి ఉత్తర్వులు జారీ చేసింది. దీన్ని నేను ఇప్పటికీ నమ్మలేకపోతున్నాను. ఈ విషయం నాకు పత్రికా కథనాల ద్వారానే తెలిసింది. చాలా బాధపడ్డాను'' అంటూ బానో కన్నీళ్ల పర్యంతమయ్యారు.

''నాకు 19 ఏండ్ల వయస్సు ఉన్నప్పుడు.. నా ప్రపంచం నా పసిబిడ్డ, నా కుటుంబం, నా ఇల్లు. మానవత్వంపై నాకున్న నమ్మకాన్ని నా నుంచి క్రూరంగా లాగేసుకున్నారు. ఆ రోజు నుంచి 24 ఏండ్లుగా, నా కోసం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళలకు న్యాయం కోసం నేను పోరాడుతూనే ఉన్నా. ఈ విషయంలో నాకు లక్షలాది మంది మద్దతు, సంఘీభావపు స్వరాలు తోడుగా నిలవడం వల్లే ఇది సాధ్యమైంది'' అని ఆమె అన్నారు.

'' అయినా ఈ రోజు, నేను ఎంతో కష్టపడి గెలుచుకున్న న్యాయాన్నే కోల్పోతున్నాను. పాత భయాలు మళ్లీ తలెత్తుతున్నాయి. నాకు మరోసారి భయంగా ఉంది. నా కోసం, నా కుటుంబం కోసం, నా పిల్లల కోసం. న్యాయంపై విశ్వాసాన్ని మరోసారి కోల్పోతానేమోనని కూడా భయమేస్తుంది. నాకు ఇంత అన్యాయం చేసిన వారికి గౌరవనీయమైన సుప్రీంకోర్టు శిక్షను ఎలా నిలిపివేయగలిగింది? కనీసం నాకు తెలియజేయకుండా వారు ఎలా ఉండగలిగారు? కోర్టు గదిలో నా గొంతు వినిపించేలా ఎలా చూసుకోలేకపోయారు?" అని బానో అన్నారు.

'' నా పిల్లలు జీవితాంతం ఈ భయాలు, గాయాలతో బ్రతకడానికి అర్హులు కారని, అందుకే తాను ఈ ఉత్తర్వును వ్యతిరేకిస్తున్నాను. నా మూడేండ్ల కూతురు సలేహా జ్ఞాపకానికి న్యాయం జరగాలి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళలందరి కోసం నేను ఇది చేస్తున్నాను. ఎందుకంటే ఏ మహిళ, ఏ బాధితురాలు, ఏ పౌరురాలు కూడా ఈ శాశ్వతమైన గుర్తింపు, సమానత్వం పరీక్షను భరించాల్సిన అవసరం లేదు, జీవితాంతం న్యాయం కోసం పోరాడాల్సిన అవసరం లేదు," అని బానో అన్నారు.

న్యాయవ్యవస్థపై అవిశ్వాసం కలిగించింది : బిల్కిస్ బానో

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు తీర్పు తనకు న్యాయవ్యవస్థపై అవిశ్వాన్ని కలిగించిందని 2002 గుజరాత్ అల్లర్ల బాధితురాలు బిల్కిస్ బానో తెలిపారు. ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా పోరాడతానని స్పష్టం చేశారు. సీనియర్ న్యాయవాది శోభా గుప్తా ద్వారా బిల్కిస్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ తీర్పు తనను దిగ్భ్రాంతికి, బాధకు గురిచేసిందని, న్యాయవ్యవస్థపై అవిశ్వాన్ని కలిగించిందని పేర్కొన్నారు. ''మరోసారి, అంటే రెండవసారి కూడా సుప్రీంకోర్టు నన్ను పిలవకుండానే ఒక ఉత్తర్వు జారీ చేసిందంటే నమ్మలేకపోతున్నాను. తీర్పు గురించి నాకు ప్రతికా కథనాల ద్వారా తెలిసింది'' అని పేర్కొన్నారు. ''నాకు అన్యాయం చేసిన నిందితుల శిక్షను సుప్రీంకోర్టు ఎలా నిలిపివేయగలదు. కనీసం నాకు సమాచారం కూడా ఇవ్వలేదు. కోర్టులో నా వాదనను ఎందుకు వినలేదు '' అని బానో ప్రశ్నించారు. అక్టోబర్ 28న ఈ ఉత్తర్వులు జారీ చేయడానికి ముందు కూడా తనకు సమాచారం ఇవ్వలేదని, తన వాదనను కూడా వినిపించలేదని ఆమె తెలిపారు. ''శిథిలమైన జీవితాన్ని తిరిగి నిర్మించుకున్నాను. నవ్వడం నేర్చుకున్నాను. కానీ, అక్టోబర్ 28 నాటి ఉత్తర్వులు నన్ను మరోసారి భయాందోళనకు గురిచేశాయి'' అని తెలిపారు.

'' నేను తప్పనిసరిగా ఈ పోరాటం చేయాలి. నా పిల్లల కోసం ఈ నిర్ణయం తీసుకున్నాను. వారు జీవితాంతం భయాలు, గాయాల జ్ఞాపకాలతో బతకాల్సిన అవసరం లేదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళలందరి కోసం కూడా నేను ఈ పోరాటం చేస్తున్నాను'' అని బానో పేర్కొన్నారు.

కొద్ది రోజుల్లో పెండ్లి.. అంతలోనే విషాదం

- విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి.. పెండ్లి ఇంట్లో తీరని విషాదం

బాపట్ల : మరికొద్ది రోజుల్లో పెండ్లి బాజాలు మోగాల్సిన ఇంట్లో విషాదం అలుముకుంది. వివాహానికి సిద్ధమవుతున్న యువకుడు విద్యుత్ షాక్‌కు గురై ప్రాణాలు కోల్పోయాడు. పెండ్లి పనుల్లో నిమగ్నమైన కుటుంబంలో ఒక్కసారిగా చోటుచేసుకున్న ఈ ఘటన బంధువులు, స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం ... మార్టూరు సమీపంలోని ఆదిజాంబవ కాలనీలో నివాసం ఉంటున్న పెద్దకర్ణి యశ్వంత్ (22) కు ఇటీవల వివాహం నిశ్చయమైంది. పెండ్లి నేపథ్యంలో ఇంటికి మరమ్మతులు చేయిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం ఇంటి పై అంతస్తు నుంచి మెట్ల మీదుగా కిందకు దిగుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. దీంతో అదుపుతప్పి మెట్లపై నుంచి కింద పడిపోయాడు. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే యశ్వంత్‌ను మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

తల్లిని కోల్పోయిన కుటుంబానికి మరో దెబ్బ ...

యశ్వంత్ తల్లి గతంలోనే మృతి చెందడంతో సోదరి దగ్గరుండి అతడి వివాహ ఏర్పాట్లు చూసుకుంటోంది. మరికొద్ది రోజుల్లో సోదరుడి పెళ్లి జరగనుందన్న ఆనందంలో ఉన్న కుటుంబానికి ఈ ఘటన తీరని శోకాన్ని మిగిల్చింది. కళ్లముందే పెళ్లి ఏర్పాట్లు జరుగుతుండగా, సోదరుడు విగతజీవిగా మారడంతో ఆ సోదరి రోదనలు బంధువులను కలచివేశాయి. పెళ్లి పీటలు ఎక్కాల్సిన యువకుడు అకాల మరణం చెందడంతో కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. మార్టూరు అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ యార్లగడ్డ శ్రీనివాసరావు కేసు నమోదు చేశారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

ఫోన్‌పేతో కేరళం స్టార్టప్ మిషన్ ఒప్పందం

కొచ్చి : కేరళలో స్టార్టప్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఫోన్‌పే, కేరళ స్టార్టప్ మిషన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. సీఎం వీడీ సతీశన్ సమక్షంలో కుదిరిన ఈ ఒప్పందం ద్వారా స్టార్టప్‌లకు పేమెంట్ గేట్‌వే, సాంకేతిక సహాయం, మెంటర్‌షిప్ అందించనున్నారు. చెల్లింపుల ప్రక్రియను సులభతరం చేసి, వ్యవస్థాపకులు ఉత్పత్తుల అభివృద్ధిపై దృష్టి పెట్టేలా తోడ్పడతామని ఫోన్‌పే పేమెంట్స్ హెడ్ దీప్ అగర్వాల్ తెలిపారు. ఈ భాగస్వామ్యం స్టార్టప్‌ల అంతర్జాతీయ విస్తరణకు దోహదపడుతుందని కేఎస్‌యూఎం సీఈఓ అనూప్ అంబిక పేర్కొన్నారు.

ఐఫాక్ బోర్డులో ఐసీపఐ అధ్యక్షుడు ప్రసన్న కుమార్

హైదరాబాద్ : ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అకౌంటెంట్స్ (ఐఫాక్) బోర్డు సభ్యుడిగా ఐసీపఐ అధ్యక్షుడు సీఏ ప్రసన్న కుమార్ డి మూడేళ్ల కాలానికి ఎన్నికయ్యారు. సియోల్‌లో జరిగిన ఐఫాక్ కౌన్సిల్ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. తెలుగు రాష్ట్రాల నుంచి ఈ పదవికి ఎన్నికైన తొలి చార్టర్డ్ అకౌంటెంట్‌గా ఆయన నిలిచారు. ఐసీఏఐ ఉపాధ్యక్షుడు సీఏ మంగేష్ కినారే సాంకేతిక సలహాదారుడిగా వ్యవహరించనున్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, దక్షిణ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. అడ్మిన్‌స్ట్రేటివ్ కార్యాలయం: 6వ అంతస్తు (టవర్ 2), బిల్డింగ్ నెం.క్యూ2, ఆరం క్యూ పార్క్, జనరల్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి-400710.

ఆర్థికసహాయంగా స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"గా పేరుగలిగి మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనమైనది, దీని తదనుగుణంగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ నుంచి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్పు చెందినది, దీని యొక్క అధీకృత అధికారిగా క్రింది సంతకందారు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**గా (ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ తేది 13.11.2022) పేరు పొందినది, కంపెనీల చట్టం,1956లోని నిబంధనల ప్రకారం దీని యొక్క వ్యవస్థాపన జరిగింది, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కార్యకలాపాలను కొనసాగిస్తున్నది, దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, దీని యొక్క అడ్మిన్‌స్ట్రేటివ్ కార్యాలయం చిరునామా: 6వ అంతస్తు(టవర్2), బిల్డింగ్ నెం.క్యూ2, ఆరం క్యూ పార్క్, జనరల్ 4/1, టిటిసి, థానే బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవి ముంబయి-400710, ది సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ పట్టికలో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ రుణగ్రహీతలకు **డిమాండ్ నోటీసులు** జారీచేసి, సదరు డిమాండ్ నోటీసుల్లో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరడమినది. రుణగ్రహీతలు బకాయిల మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వసాధారణులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **17-11-2026** తేదీన **లాంఛనప్రాయంగా** తమ స్వాధీనంలోకి తీసుకున్నారు.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1) కొట్టూరి రామ్ మోహన్, తండ్రి: కొట్టూరి యాదయ్య,వయస్సు:51 ఏండ్లు, వృత్తి:సెల్స్ ఎంప్లాయి, నివాసం: ఇంటి నెం.12-1-172, కుమ్మర్‌వాడి, ఆసిఫ్ నగర్,దత్తాత్రేయ కాలనీ, హైదరాబాద్-500028, బి/ట: "విజాగ్ క్లౌడ్ కిచెన్"పైన పేర్కొన్న విధంగా నివాసం చిరునామా, 9848353108.2)మాణిక్ ప్రసాద్ కొట్టూరి, తండ్రి: యాదయ్య కొట్టూరి,వయస్సు:54 ఏండ్లు, వృత్తి:సెల్స్ ఎంప్లాయి, నివాసం:ఇంటి నెం.12-1-172, కుమ్మర్‌వాడి, ఆసిఫ్ నగర్,దత్తాత్రేయ కాలనీ, హైదరాబాద్-500028, బి/ట: "మానిక్స్ హెయిర్ కట్టింగ్ సెలూన్" ఆసిఫ్ నగర్, హైదరాబాద్-500028, 9848353108.3) సాయి రోహన్ మల్యాకీగిరి, తండ్రి: రవి మల్యాకీగిరి, వయస్సు:28ఏండ్లు, వృత్తి: ప్రయివేట్ ఎంప్లాయి, నివాసం:ఇంటి నెం.12-1-172, కుమ్మర్‌వాడి, ఆసిఫ్ నగర్,దత్తాత్రేయ కాలనీ, హైదరాబాద్-500028,కార్యాలయం: "డెలాయిట్ కన్సల్టింగ్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్""ఆసోసియేట్"గా విధులు, గచ్చిబౌలి, హైదరాబాద్-500032, 9700293946.....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/పట్టబద్ధమైన వారసులు	రూ. 2409984/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల తొమ్మిది వేల తొమ్మిది వందల ఎనభై నాలుగు మాత్రమే)

ఆస్తి యొక్క వివరాలు: ఎండిపిటిఎంటిఎఫ్2401220002: స్థిరాస్తి యొక్క వివరాలు: (ఆస్తి యొక్క హక్కుదారు పేరు: కె.మానిక్ ప్రసాద్ మరియు కె.రామ్ మోహన్, తనఖాపెట్టిన డీడ్ తేది: 27-01-2024, దాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ నెంబర్: 552/2024, సదరు ఆస్తి: సబ్ రిజిస్ట్రార్: గోల్కొండ వారి ఫైల్‌లో వున్నది. ఆస్తికి సంబంధించిందీ యొక్క ఎంఐహెడ్ నెం.12-1-172/ఏ (పిటిఐన నెం.1071219011), (సంబంధిత పాత ఇంటి నెం.12-1-172) (గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటుగా మరియు మొదటి అంతస్తు), బిల్ట్అప్ 112 చ.గ. లేదా 93.63చ.మీ. కుమర్‌వాడి, ఆసిఫ్‌నగర్, హైదరాబాద్ మరియు హద్దులు: తూర్పు: పొరుగువారి ఆస్తి, వాస్తవంగా: పొరుగువారి నివాసం, పడమర: పొరుగువారి ఆస్తి, వాస్తవంగా: పొరుగువారి నివాసం, ఉత్తరం: పొరుగువారి ఆస్తి, వాస్తవంగా: పొరుగువారి నివాసం, దక్షిణం: రోడ్డు.

ఇందుమూలంగా ప్రకటన ద్వారా సర్వసాధారణులకు హెచ్చరించడమేమనగా, **ఎస్ఏహెచ్ఎల్** యొక్క అధీకృత అధికారి, ఇందు పై పేర్కొన్న స్థిరాస్తిని చట్టబద్ధంగా **లాంఛనప్రాయంగా** స్వాధీనం చేసుకున్నారు మరియు రుణగ్రహీతలు మరియు రుణగ్రహీతల ఏ పేరైనా వ్యక్తి ఈ నోటీసు స్వీకరించిన తరువాత **ఎస్ఏహెచ్ఎల్** యొక్క ముందస్తు అనుమతి లేకుండా, ఈ ప్రకటనలో పేర్కొన్న పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా లావాదేవీలు జరుపుటకు బదలాయింపు చేయలేరని గమనించగలరు.

తేది:17-11-2026, ప్రదేశం: హైదరాబాద్ — **సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

డ్రగ్స్ మాఫియాపై వార్తలు.. జర్నలిస్టును కాల్చిచంపిన దుండగులు

శాన్‌జోస్ : డ్రగ్స్ అక్రమ రవాణా, అవినీతిపై బహిరంగంగా వార్తలు ప్రచురించిన సెంట్రల్ అమెరికాలోని కోస్టారికా జర్నలిస్ట్ కామిలో రోడ్రిగ్జ్‌ను గుర్తు తెలియని దుండగులు సోమవారం కాల్చి చంపారు. తనకు ప్రాణహాని ఉందని, బెదిరింపులు వస్తున్నాయని రోడ్రిగ్జ్ ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. రోడ్రిగ్జ్ శాన్ మిగెల్ డి శాంటో డొమింగో జిల్లాలో ప్రయాణిస్తుండగా మోటార్‌సైకిల్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు అతిదగ్గరగా కాల్చి చంపారు. ఈఘటనపై న్యాయ విచారణ విభాగం (ఒఐజె) దర్యాప్తు ప్రారంభించింది.

డ్రగ్స్ అక్రమ రవాణా, అవినీతికి సంబంధించిన వార్తలను రోడ్రిగ్జ్ సోషల్‌మీడియాలో వరుస వీడియోల్లో వెల్లడించారు. నిందితుల పేర్లతో పాటు, నేర సంస్థలతో వారికి ఉన్న సంబంధం గురించి ఆ వీడియోల్లో వివరించారు. ఈ ఘటనపై అటార్నీ జనరల్ కార్లో డియాజ్ స్థానిక మీడియాతో మాట్లాడారు. తనకు బెదిరింపులు వస్తున్నాయంటూ రోడ్రిగ్జ్ గతంలోనే ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. బాధితులు, సాక్షులకు సహాయం అందించే ఒక కార్యక్రమంలో ఆయన పేరు నమోదు చేసుకున్నప్పటికీ, అటార్నీ జనరల్ కార్యాలయం సిఫార్సు చేసిన భద్రతను ఆయన తిరస్కరించారని అన్నారు. రోడ్రిగ్జ్ వెల్లడించిన వివరాలను, హత్యకు గల ఇతర కారణాలను దర్యాప్తు అధికారులు పరిశీలిస్తారని డియాజ్ చెప్పారు.



ప్రశ్నిస్తున్న యువ కార్యకర్తలపై దాడులా..?

నిర్బంధాలకు చట్టపరమైన కారణాలు వెల్లడించాలి : ప్రొఫెసర్ హరగోపాల్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రజాస్వామిక హక్కుల కోసం ప్రశ్నిస్తున్న యువ సామాజిక కార్యకర్తల ఇండ్లల్లో అర్ధరాత్రి పోలీసులు తనిఖీలు నిర్వహించి.. పలువురిని నిర్బంధించడాన్ని తెలంగాణకు చెందిన వివిధ పౌర సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఇజ్రాయిల్ రక్షణ, నిఘా సాంకేతిక సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం కొనసాగిస్తున్న సంబంధాలపై ప్రశ్నించినందుకే కార్యకర్తలను లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించాయి. హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం మీడియా సమావేశంలో ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడారు. నవంబర్ 16న హైదరాబాద్‌లోని టీ-హబ్, తెలంగాణ ప్రభుత్వ ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ల శాఖ సంయుక్తంగా 20 ఇజ్రాయిల్ కంపెనీలతో వ్యాపార కార్యక్రమం నిర్వహించాయని తెలిపారు. ఈ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకుంటున్న ఒప్పందాలు, ముఖ్యంగా రక్షణ, నిఘా రంగాల్లో భాగస్వామ్యంపై పౌర సంఘాలుప్రశ్నలులేవనెత్తాయని చెప్పారు.

ఈ నేపథ్యంలో నవంబర్ 15 అర్ధరాత్రి నుంచి 16వ తేదీ తెల్లవారుజాము వరకు రాష్ట్రవ్యాప్తంగా పలువురు పౌర హక్కుల సంఘాల కార్యకర్తల నివాసాలకు పోలీసులు వెళ్లినట్లు వివరించారు. మీర్‌చౌక్ పోలీసులు చార్మినార్‌లోని లక్డీకోట ప్రాంతంలో ఉన్న స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ (ఎస్ఐఓ) తెలంగాణ కార్యాలయానికి వెళ్లి రాష్ట్ర అధ్యక్షులు ఫరాజ్ అహ్మద్ గురించి ఆరా తీశారని, రాష్ట్ర క్యాంపస్ కార్యదర్శి మహమ్మద్ తాజ్, రాష్ట్ర కార్యదర్శి తఖియుద్దీన్ జైద్‌లను అదుపులోకి తీసుకుని రాత్రంతా నిర్బంధించినట్లు చెప్పారు. నిజామాబాద్‌లో ఎస్ఐఓ నాయకుడి నివాసానికి పోలీసులు వెళ్లగా, ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలో ఏపీసీఆర్ రాష్ట్ర సమన్వయకర్త ఉమర్ ఫారూఖ్‌ను అదుపులోకి తీసుకున్నారని వివరించారు. రాజేంద్రనగర్, సంగారెడ్డి ప్రాంతాల్లోనూ కార్యకర్తలను పోలీస్‌స్టేషన్లకు రావాలని ఆదేశించినట్లు తెలిపారు.

ప్రొఫెసర్ ఖలీదా పర్వీన్, ప్రొఫెసర్ పద్మజా షా మాట్లాడుతూ.. యువ కార్యకర్తలను ఏ కారణంతో నిర్బంధించారో పోలీసులు స్పష్టత ఇవ్వాలని, వారి హక్కులకు భంగం కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఇజ్రాయిల్ రక్షణ, నిఘా, సాంకేతిక సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలు, భాగస్వామ్యాల వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలన్నారు. ఈ సమావేశంలో హ్యూమన్ రైట్స్ ఫోరం సభ్యులు ఎస్.క్యూ. మసూద్, సారా మాథ్యూస్, మీరా సంగమిత్ర, సంజీవ్, ఎస్ఐఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హమ్మాదుద్దీన్, తెలంగాణ ప్రజల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు కన్నెగంటి రవి, ఎస్. శీతాలక్ష్మి, లిస్సీ జోసెఫ్, రుబీనా మజార్, మారియా తబ్సుం, సబా ఖాద్రీ, శుభా ప్రదీప్, మజీద్ షట్టారి, అలీ అస్గర్, ఎం.ఎ. ముజీబ్ అయ్యూబ్, యాస్మీన్ పాల్గొన్నారు.

ఈవెంట్లతో ప్రజాధనం వృధా

కనీస వేతనాలు ఇవ్వాలని శాట్ కోచ్ ల డిమాండ్

నవతెలంగాణ-హైదరాబాద్:



తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ గత రెండేండ్లుగా ఈవెంట్ల పేరిట ప్రజా ధనం వృధా చేసింది. క్రీడలపై అవగాహన లేని వారిని టెక్నికల్ పోస్టుల్లో డిప్యుటేషన్ పై తీసుకొచ్చి పెట్టారు. ఫలితంగా గ్రేడ్-3 వేతనం అందుకోవాల్సిన కోచ్ లు రోజు కూలీ వేతనంతో క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్నామని 70 మంది శాట్ కోచ్ లు, 200 మంది క్రీడాకారులు ఎల్బీ స్టేడియం ముందు మంగళవారం శాంతియుత నిరసన ప్రదర్శన చేపట్టారు. సాయ్, ఇతర రాష్ట్రాల మాదిరి కోచ్ లకు కనీస వేతనం రూ. 45 వేలు ఇవ్వాలని శాట్ ఎండీ సోనిబాల దేవికి వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం పని చేస్తున్న కోచ్ లకు ఈఎస్ఐ, పీఎఫ్ వంటి కనీస సదుపాయాలు లేవని, ఉద్యోగ భద్రత అసలుకే లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఫామ్ నెం.యుఆర్‌సి-2

చట్టంలోని చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్ గురించి ప్రకటనకు సంబంధించి ఇస్తున్న ప్రకటన

(కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374 (బి) మరియు కంపెనీస్ (అథారైజ్డ్ టు రిజిస్టర్) రూల్స్, 2014 యొక్క రూల్ 4(1)ను అనుసరించి)

1) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 366 యొక్క ఉప- సెక్షన్ (2)ను అనుసరించి ఈ రోజు నుండి పదిహేను రోజుల తర్వాత గానీ, ఇకపై ముప్పై రోజుల గడువు ముగియక ముందే "మెస్సర్స్ యూనిటీ మాల్ అండ్ స్పేసెస్ ఎల్ఎల్పి"ని అనే ఎస్ఎల్పిని కంపెనీల చట్టం, 2013లోని చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద పేర్ల ద్వారా పరిమితమైన కంపెనీగా నమోదు చేయడానికి, కంపెనీల రిజిస్ట్రార్ కార్యాలయం: సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ ప్లాట్ నెం. 6,7,8, సెక్టార్ 5, ఐఎంటి మనేసర్, జిల్లా గుర్గావ్ (హర్యానా), పిన్ కోడ్ 122050 వద్ద రిజిస్ట్రార్ వారికి దరఖాస్తు చేయాలని భావిస్తున్నారు.

2) కంపెనీ యొక్క ప్రధాన లక